ప్రజాశక్తి
బుధవారం 1 మే 2024 1
అనంతపురం శ్రీ సత్యసాయి

సమాజాభివృద్ధిలో కార్మికులు, కర్షకులు, శ్రామికుల సేవలు కీలకం. అలాంటి కార్మికులు నేడు అభద్రత భావంతో జీవనం సాగిస్తున్నారు. వెట్టిచాకిరీ, వివక్ష నేటికీ కొనసాగుతోంది. ప్రభుత్వాలు, పాలకులు మారినా కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదు.అమెరికాలోని చికాగోలో పని గంటల విధానం అమలు చేయాలని కోరుతూ కార్మికులు బలిదానం చేశారు. ఆ కార్మికుల పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా మే 1తేదీన మేడేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా బుధవారం నాడు 135వ మేడే వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసుకున్నారు.

శ్రమజీవుల పోరాటమే..!

- నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలు
- ఎన్నికల్లో కార్మిక సమస్యలు అజెండాలోకొచ్చేనా..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సమాజాభివృద్ధిలో కార్మికులు, కర్షకులు, శ్రామికుల సేవలు కీలకం.రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే వారి పాత్ర ఎంతో ముఖ్యమైనది. అలాంటి కార్మికులు నేడు అభద్రత భావంతో జీవనం సాగిస్తున్నారు. వెట్టిచాకిరీ వివక్ష నేటికీ కొనసాగుతోంది. న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడి జరుగుతోంది. కార్మిక చట్టాల్లోనూ మార్పులు తీసుకొచ్చింది. దీనికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు సంయుక్తంగా ఈ ఐదేళ్ల కాలంలో అనేక సమ్మెలు సైతం చేపట్టారు. కార్మిక చట్టాల పరిరక్షిం చాలంటే ఇప్పటికీ నిరసనలు కొనసాగుతున్నాయి. అదే విధంగా రాష్ట్రంలోనూ ఈ కాలంలో కార్మికులు పెద్దఎత్తున పోరాటాలు సాగించారు. రాష్ట్రంలో 15 సంవత్సరాలు కనీసం కనీస వేతనాలను సవరించలేదు. దీని మూలంగా పక్క రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం రూ.13 వేల వరకు ఉంటే... రాష్ట్రంలో ఆరు వేల వరకే ఉంది. ప్రధానంగా హిందూపురం ప్రాంతంలో ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. హిందూపురం తూముకుంట పారిశ్రామిక వాడలో ఆరు వేల కనీస వేతనం అమలు జరుగుతుండగా, మూడు కిలోమీటర్ల అవతల కర్నాటక లోని

మిగతా 3లో

స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

ఎన్నికల పరిశీలకులు మనీష్ సింగ్, సి.అజయ్ నాథ్‌ఝా

జెఎన్‌టియులో స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు-2024 కోసం నగరంలోని జెఎన్‌టియులో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్‌రూమ్‌లు, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్, సి.అజయ్ నాథ్‌ఝా, పోలీస్ పరిశీలకులు రవి కుమార్‌లు ఆదేశించారు. మంగళవారం నాడు అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికలు - 2024 దృష్ట్యా జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్‌లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ

మిగతా 3లో

రూ.1,99,97,500

నగదు స్వాధీనం

అనంతపురం నగరంలో భారీగా నగదు పట్టుబడింది. విద్యుత్ నగర్ సర్కిల్లో రెండవ పట్టణ పోలీసులు మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టిన సమయంలో ఓ కారులో రూ.1,99,97,500 నగదునుస్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న నగదు

"మేడే" శుభాకాంక్షలు
మండల ప్రజలకు,ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు "మేడే" శుభాకాంక్షలు

ఏ.పీ.అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రొద్దం మండల కమిటీ

మార్పు తీసుకురావడంలో మీరు ఎలా తోడ్పడవచ్చు ?

నెలవారి విరాళం
చిన్న మొత్తం, గొప్ప మార్పు!
ప్రతినెల మీ విరాళంతో సులభంగా మార్పును తీసుకురండి.

హుండీ ఉద్యమంలో పాల్గొనండి
మీ వంతు సహాయం ఎన్నో జీవితాలను ప్రభావితం చేయగలదు!

1,681
మంది పిల్లల విద్యకు మద్దతు

1,62,000
హుండీలు

26,000+
నెలవారి దాతలు

"మనం చేసేప్రతి యొక్క మంచి పని, ఎక్కడికిపోదు, ఈ ప్రపంచంలో ఎక్కడోఒక చోట అది శాశ్వతంగా ఉంటుంది." - విన్సెంట్ ఫెర్రర్

సంప్రదించండి

హెడ్ ఆఫీసు:
రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్,
బెంగుళూరు హైవే, అనంతపురం.
ఏపీ, ఇండియా-515001
ఫోన్:08554271377

మేనేజర్,
ఇండియా ఫర్ ఇండియా,
రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్,
అనంతపురం.
ఫోన్:9441576527

IFI INDIA FOR INDIA
VicenteFerrer Rural Development Trust

పెద్దకొడుకుగా వచ్చా..ఆశీర్వదించండి..: విశ్వ

ప్రజాశక్తి-వజ్రకరూరు

'నియోజకవర్గ పెద్ద కొడుకుగా మీ ముందుకు వచ్చా.. ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా..' అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కూడేరు మండలం పి.నారాయణపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నివర్గాలకూ మేలు జరిగిందన్నారు. చంద్రబాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు మతతత్వ పార్టీతో జతకట్టి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు అండ్ కో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. ప్రజలందరూ గమనించి కూటమి అభ్యర్థులకు బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి ప్రభుత్వం గెలిస్తేనే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి


విశ్వేశ్వరరెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాగా ఎం.ఎం హళ్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుజ్జల రాజప్ప, పరమేష్ వైసిపిలో చేరారు. వీరికి విశ్వేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కాగా వై.విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి ఉరవకొండ పట్టణంలోని 7వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గెలిస్తేనే రాష్ట్రంలోని అన్నివర్గాలకూ మేలు జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో సిఎం జగనన్న దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం నీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు వైసిపి నాయకులు పూలమాలలు వేసి సత్కరించారు. అలాగే మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రోడ్‌షో నిర్వహించారు

అలాగే విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శంకరనారాయణ, విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి శంకరనారాయణ సోదరుడు మల్లికార్జున, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబువి చేతగాని హామీలు

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

అనంతపురం : ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దుర్బుద్ధితో టిడిపి అధినేత చంద్రబాబు అమలుకు సాధ్యంకాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నారని వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ విమర్శించారు. మంగళవారం కళ్యాణదుర్గం మండలంలో బోరంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా నిర్వహించి రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు గతంలో 650 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారన్నారు. దీంతో ప్రజలు ఇంటికి పంపారన్నారు. ఇప్పుడు మళ్లీ ఎలాగైనా అధికారం చేపట్టడానికి వెయ్యి అబద్ధాలు ఆడడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. ప్రజలందరికీ ఇళ్లకే సంక్షేమ పథకాలు అందించిన జగన్‌ను మరోసారి సిఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రజక కార్పొరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, నాయకులు ఉమామహేశ్వర నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు : వైవిఆర్

గుత్తి : వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తొండపాడు, టి.కొత్తపల్లి, వన్నేదొడ్డి, శ్రీపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలతో ఏ ఒక్కరికీ లబ్ధి చేకూరాలేదన్నారు. కావున చంద్రబాబు మాయమాటలను నమ్మరాదన్నారు. జగనన్న ద్వారానే రాష్ట్రంలో సంక్షేమం అభివద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, సర్పంచులు రుక్మిణమ్మ, ఎన్.రాజేశ్వరి, బేడల లక్ష్మీదేవి, కె.రమేష్‌నాయుడు, చిదంబరి, నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, ఎన్.సి.రంగయ్య, ఎ.సూర్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, ఎస్.రాముయాదవ్, కె.కృష్ణమోహన్‌నాయుడు, లక్ష్మీరెడ్డి, బేడల రమేష్, ఎన్.రామచంద్ర, కె.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వెంకటరామిరెడ్డి

జగన్‌తోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి

వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

సిఎం జగన్‌తోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని వైసిపి అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. అనంతపురంలోని జయ మణెమ్మ కళ్యాణ మండపంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయత సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులపై చంద్రబాబు చూపిస్తున్న కపటప్రేమను నమ్మొద్దన్నారు. గతంలో నడిరోడ్డుపై నాయీబ్రాహ్మణ సోదరులను అవమానించిన చంద్రబాబును ఎన్నటికీ మరచిపోలేమన్నారు. ఇప్పుడు కేవలం ఓట్ల కోసం తాయిలాలు వేస్తున్నారన్నారు. కేవలం కుల వృత్తికే పరిమితమైన నాయీ బ్రాహ్మణులను రాజకీయంగా పైకి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు నాయి బ్రాహ్మణులకు కేవలం కత్తెర, బ్లేడ్లు, కుర్చీతోనే సరి పెడితే జగన్ అధికారంలోకి వచ్చాక రాజకీయంగా ఉన్నత స్థానాలకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. అంతేగాకుండా ప్రత్యేకం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి ఏడాది రూ.10వేల నగదు, షాపులకు ఉచిత కరెంటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, నాయకులు పామిడి వీరాంజనేయులు, మీసాల రంగయ్య, పైలా నరసింహయ్య, రమేష్‌గౌడ్, వాసంతి సాహిత్య, యానాదయ్య, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

రైతు సంక్షేమమే లక్ష్యం : అమిలినేని

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రైతు సంక్షేమమే టిడిపి అధినేత చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మంగళవారం శెట్టూరు మండలం చెర్లోపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో అమలు చేస్తున్న అన్ని పథకాలనూ తిరిగి ప్రారంభించేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అరాచకాలతో ప్రారంభమైన వైసీపీ పాలన అన్నివిధాలా ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం, ఇసుక దందా, అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలతో రాష్ట్రం అతలాకుతలమైందని గుర్తు చేశారు. ఈ సమయంలో చంద్రబాబుతోనే సువర్ణ పాలన సాధ్యమన్నారు. కావున ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు ఆర్టీసీ శంకర్, గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న సురేంద్రబాబు

ఆదరిస్తే..చెరువులకు నీరందిస్తాం..: పయ్యావుల

బెలుగుప్ప : ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతోపాటు చెరువులన్నింటికీ నీరు అందిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కోనాపురం, శీర్పి, విరుపాపల్లి, యలకలవంక తండా, బ్రాహ్మణపల్లి తండా, బ్రాహ్మణపల్లి, రమనేపల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో కాలువలు తవ్వడానికి ఆయా గ్రామ రైతులు భూములు ఇచ్చారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారందరికీ ఇప్పటికి పరిహారం సొమ్ము ఇవ్వలేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే భూములు కోల్పోయిన రైతులకు 18 శాతం వడ్డీతో సహా డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరిస్తే గండికోట నుంచి నీరు తెస్తాం..

బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే గండికోట నుంచి నీరు తీసుకొచ్చి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల, పుట్లూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల, పుట్లూరు గ్రామాలు నీటిఎద్దడితో విలవిలలాడుతున్నాయన్నారు. తనను ఆదరిస్తే పుట్లూరు మండలవ్యాప్తంగా నీటి సమస్య లేకుండా తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఐదేళ్ల కాలం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తామని పేపర్లు చూపిస్తూ మభ్యపెట్టారన్నారు. టిడిపి హయాంలోనే గండికోట నుంచి గరుగుచింతలపల్లికి నీరు తెచ్చేందుకు ప్రయత్నాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెసి పవన్‌కుమార్‌రెడ్డి, ముట్టిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, జెఆర్‌పేట బాబు, బాలరంగయ్య, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌నాయుడు, గోవర్ధనరాజు, రాము మునిరెడ్డి, బి.రామచంద్రారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పుల్లారెడ్డి, శివారెడ్డి, బ్రహ్మయ్య, రంగయ్య, శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

నార్పల : మండలంలోని తుంపెర గ్రామంలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అంతేగాకుండా వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరిస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, ఆలం నాగర్జుననాయుడు పాల్గొన్నారు.

వైసిపి, టిడిపిని ఇంటికి సాగనంపుదాం..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్రంలోని బిజెపికి కుమ్ముకాస్తున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి నాయకులను సాగనంపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండలోని ఇంద్రానగర్, అంబేద్కర్ నగర్‌లలో వామపక్షాల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరించి అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పదేళ్లుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. తనను గెలిపిస్తే రెండేళ్లలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఒకవేళ పరిష్కరించకపోతే తన ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేసి మీతో కలిసి పోరాటాలు సాగిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి పదేళ్ల ప్రత్యేక హోదా,ఉపాధి కూలీలకు రూ.400 వేతనం, రూ.2లక్షల రైతు రుణమాఫీ, రైతుకు పంట గిట్టుబాటు, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వై.మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

తనయుల విస్తృత ప్రచారం

వై.మధుసూదన్‌రెడ్డికి మద్దతుగా తనయులు నిఖిల్‌నాథ్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ఉరవకొండ మండల పరిధిలోని రాచర్ల, రాచర్ల తండా, కూడేరు మండల పరిధిలోని మరుట్ల 3వ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా బెలుగుప్ప మండలం ఎన్.గుండ్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నిఖిల్‌నాథ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో వెంకట్‌రెడ్డి, పాటిల్ గోపాల్‌రెడ్డి, పర్వతరెడ్డి, మాల ప్రకాష్, మాల మచ్చప్ప, అర్చన, హనుమంతు, వేగిన రుద్రయ్య, నారాయణ ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సమస్యలను పరిష్కరించండి

అనంతపురం క్రైం : సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ విషయంలో నెలకొన్న సమస్యలు తీర్చాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఫారం-12 సంబంధిత ఎన్నికల అధికారులకు అందచేసినా రసీదు ఇవ్వకపోవడం వల్ల వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వేసే సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని ఆందోళన పరిస్థితి నెలకొందన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తమకు జరిగిన శిక్షణ తరగతుల్లో సంబంధిత ఎన్నికల అధికారులకు ఫారం-12 అందచేశారని, ప్రస్తుతం ఇతర పోలింగ్ అధికారులు మే 1వ తారీకు వరకు ఫారం -12ను తాము విధులు నిర్వహించే నియోజకవర్గాలల్లో లేక స్థానికంగా ఉండే నియోజక వర్గాల్లో అందచేస్తున్నారన్నారు. వీళ్లందరికీ రసీదు ఇవ్వకపోవడం వల్ల తాము ఓటు వేసే అవకాశం కోల్పోతామనే ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా నాయకులు నాగరాజు, వెంకటేష్, జోషి పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లావ్యాప్తంగా నాలుగు రాష్ట్ర ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని జిల్లా గురుకుల సంక్షేమ అధికారి మోహన్‌రామ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024- 25 విద్యా సంవత్సరానికి మూడవ తరగతిలో ప్రవేశాలకు నాలుగు నుంచి తొమ్మిదవ తరగతులకు బ్యాక్లింగ్ కింద ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.గిరిజన బాల బాలికల తల్లితండ్రులు సంబంధిత పాఠశాలల్లో మే 1 నుండి 20 తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఖాళీ సీట్ల వివరాలను సమీపంలో గురుకుల పాఠశాలల్లో సంప్రదించాలని సూచించారు.

చంద్రబాబువి ఆచరణ సాధ్యం కాని హామీలు

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలన్న ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ రాగే పరుశురాంతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఎలో అంతర్భాగమైన టిడిపి ఒక మ్యానిఫెస్టో ఎన్‌డిఎ ఒక మ్యానిఫెస్టో విడుదల చేస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు చెప్పే సూపర్‌సిక్స్ పథకాలకు సంబంధించిన ఏ ఒక్కటి ఎన్‌డిఎ మెనిఫెస్టోలో లేవన్నారు. 1000 పింఛన్ ఇచ్చిన చంద్రబాబు ఆరోజు 4 వేలు ఇస్తానంటే నమ్మేలా ఉందాన్నారు. చంద్రబాబు పలికిన చిలకపలుకలను రాష్ట్రమంతా అన్ని నియోజకవర్గాల్లో వల్లె వేస్తున్నారు. రంగుల మార్చే ఊసరవెల్లిలా మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి కుట్రలను ప్రజలను నమ్మొద్దన్నారు.

రూ.1,99,97,500 నగదు స్వాధీనం

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఎన్నికల వేళ అనంతపురం నగరంలో భారీగా నగదు పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నగరంలోని విద్యుత్ నగర్ సర్కిల్లో రెండవ పట్టణ పోలీసులు మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో ఏపీ 39 ఆర్‌క్యూ 0999 నెంబర్ గల ఫార్చ్యూనర్ కారు పోలీసులను చూసి దూరంగా ఆగింది. అనుమానం వచ్చిన పోలీసులు కారును తనిఖీ చేశారు. అందులో రెండు బ్యాగుల్లో నగదు బయటపడింది. వెంటనే పోలీసులు అక్కడే ఉన్న సీడీల షాపులో నగదును లెక్కించారు. రూ.1,99,97,500 ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై డ్రైవర్‌ను ప్రశ్నించగా తన దగ్గరకు ఒక వాహనం వస్తుందని, దానిని అనుసరించాలని మాత్రమే తనకు చెప్పారని తెలియజేశారు. కాగా ఈ నగదు అనంతపురం నుంచి కదిరికి తరలిస్తున్నట్లు సమాచారం. ఫార్చునర్ వాహనం రికార్డులను పరిశీలించగా సదరు వాహనం కదిరి టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేరున ఉన్నట్లు తేలిందని డీఎస్పీ వీరరాఘవరెడ్డి తెలియజేశారు. దీనిపై మరింత విచారణ చేయాల్సి ఉందన్నారు. నగదును తదుపరి చర్యల నిమిత్తం అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి టూటౌన్ పోలీసులు అప్పగించారు

పకడ్బందీగా బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్

జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు - 2024లో భాగంగా తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఇప్పటికే నిర్వహించినట్లు తెలియజేశారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 18 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, అదనంగా మరో బ్యాలెట్ యూనిట్ అవసరం అయ్యాయన్నారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల కోసం 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా, ఇప్పటికే 331 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు 16 మంది కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి 20 శాతం అదనంగా 329 బ్యాలెట్ యూనిట్లను కేటాయిస్తూ మంగళవారం ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారులు నరసింహారావు, ప్రభాకర్ రావుతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులుగా పని చేస్తూ రిటైర్డ్ అయిన డ్రైవర్ కేవీ రమణ, ఎంఎ నారాయణలను ఎపిఎస్ పి టి డి జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారి సేవలను కొనియాడారు.

400 చీనీ చెట్లు దగ్ధం

రూ.5 లక్షల నష్టం

ప్రజాశక్తి-నార్పల

నార్పల గ్రామ సర్వే నెంబర్ 548లోని గుజ్జల వెంకటరామునికి చెందిన రెండు ఎకరాల్లో చీనీ చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. సోమవారం రాత్రి మంటలు చెలరేగాయి. మూడేళ్ల వయస్సు కలిగిన 400 చీనీచెట్లు, డ్రిప్ పరికరాలు, పైప్‌లైన్ మొత్తం కాలిపోయాయి. దాదాపు రూ.5 లక్షల చెట్లు దగ్ధం అయినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారి వెంకటేష్, ఉద్యానవన శాఖ విహెచ్ఎ నరేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అనంతపురం టౌన్‌లో ఉన్న P.G.Krishna Murthi అను నా కక్షిదారుడు అతని Brother P.G.Venkatesulu దగ్గర కొనిన పత్రము తేది 28/11/2010 Vaid Document No:7200/2010 అనంతపురం పాత ఊరు దగ్గర పోగొట్టు కొన్నానని పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. కావున పోలీసువారు ఎంక్వైరీ చేసి దొరకలేదని 30/04/2024 న APESD AC 37043864 న ఒక సర్టిఫికెట్ జారి చేసినారు. గత 12 రోజులుగా వెతికినారు కాని దొరకలేదు. కావున ఎవరికైన original Registered Sale Deed దొరికినచో గురువారం అనగా 02/05/2024వ తేదిన 10:00 గంటల లోపు తెలియజేయగలరు.

M.MALLA REDDY,
Advocate, Dist Notary, Ananthapur

మొదటి పేజి తరువాయి

శ్రమజీవుల పోరాట'మే'..!

పారిశ్రామిక వాడలో రూ.13 వేలు అమలు జరుగుతోంది. దీనికి కారణం కనీస వేతనాల సవరణ జరగకపోవడమే కారణం. రాష్ట్రంలో 15 సంవత్సరాలుగా కనీస వేతనాల సవరణ జరగలేదు. ఈ ఐదేళ్లలోనూ కనీస వేతన బోర్డు ఏర్పాటే జరగలేదు. ఇది ఇలాగుంటే ప్రభుత్వ స్కిమ్‌ల్లో వర్కర్లు కూడా గతేడాది అంతా కనీస వేతనాలను రూ.24 వేలకు పెంచాలని నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం వీటిని పెద్దగా పరిగణలోకి తీసుకోలేదు. ఈ ఎన్నికల సమయంలోనైనా పాలకులకు కార్మికుల కష్టాలు గుర్తుకొచ్చేనా అన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికీ అనేక హామీలిచ్చినా కార్మిక సమస్యలు ప్రధాన అజెండాపైకి ఇప్పటికీ రాలేదు. ఈ కార్మిక దినోత్సవం సందర్భంగానైనా పాలక పార్టీలు కార్మిక హక్కుల పరిరక్షణకు ఏమైనా హామీలిస్తాయా అన్నది చూడాల్సి ఉంది.

నేడు ఉమ్మడి జిల్లాలో మేడే వేడుకలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంఘటి, అసంఘటిత రంగంలో కార్మికులు పెద్దఎత్తున ఉన్నారు. వీరందరికీ కార్మిక చట్టాలేవి వర్తించడం లేదు. వేతనాల కోసం కూడా కార్మికులు నిరతరంగా సమ్మెలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నెలల తరబడి బకాయిలుంటున్నాయి. పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా లభించడం లేదు. వీటిని అమలు చేయాలని కార్మిక సంఘాలు పోరాటాలు సాగిస్తూనే ఉన్నాయి. పోరాటాలు చేసినప్పుడు కొన్నింటి అమలు చేయడం జరుగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 135వ మేడే ను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు కార్మిక సంఘాలు సమయత్తమవుతున్నాయి. ఉదయం నుంచే అన్ని ప్రాంతాల్లో ఎర్రజెండాలను ఎగురవేసి కార్మిక దినోత్సవ స్ఫూర్తిని చాటేందుకు సిద్ధమవుతున్నాయి.

స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి స్ట్రాంగ్‌రూమ్‌లు, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సరైన విధంగా బ్యారికేడింగ్, లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఆయా నియోజకవర్గాల నుంచి స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంలను తరలించే బస్సులు వచ్చివెళ్లేందుకు జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ స్ట్రాంగ్ రూమ్‌లు, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల్లో చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు. అన్ని రకాల ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ సూచనల మేరకు త్వరితగతిన పూర్తి చేశామన్నారు. అంతకుముందు జెఎన్‌టియులోని కాన్ఫరెన్స్ హాల్లో సర్వీస్ ఓటర్ రిజిస్ట్రేషన్, ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్మెంట్ సిస్టం గురించి కలెక్టర్, ఎన్ఐసి డిఐఒలు ఎన్నికల సాధారణ, పోలీస్ పరిశీలకులకు పూర్తిగా వివరించారు. మంగళవారం మధ్యాహ్నంలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, అడిషనల్ ఎస్పీలు విజయభాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, జి.వెంకటేష్, వసంతబాబు, వెన్నెల శ్రీను, డీఎస్పీ వీర రాఘవరెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, తహశీల్దార్ శివరామిరెడ్డితో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య వేడుకలు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ లో నాట్యాచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబు బాలాజీ, కమలా బాలాజీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ లలిత నాట్య కళానికేతన్ ఆధ్వర్యంలో వందల మందికి కూచిపూడి, భరతనాట్యంను నేర్పించి భారతీయ సంస్కృతి, కళలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈసందర్భంగా 40 మంది విద్యార్థులు నిర్వహించిన పలు నాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి గోరంట్ల

పట్నంలో రామ్ శంకరయ్య కాలనీ చెందిన మన్సూర్ భాష (32) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు మన్సూర్‌బాషా మద్యానికి బానిస కావటంతో ఆయన భార్య మనస్థాపంతో పుట్టింటికి వెళ్ళింది. అయితే తన భార్య తిరిగి రాకపోవడంతో మన్సూర్ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కాలనీ వద్ద జాతీయ రహదారిపై కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు నాగరాజు గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108 సాయంతో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు.

కర్నాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని పాలసముద్రం సమీపాన జాతీయ రహదారిలో బెంగళూరు నుండి అనంతపురానికి రెండు కార్లలో తరలిస్తున్న కర్నాటక మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం పట్టణం రుద్రంపేటకు చెందిన మాధవ, పామిడి మండలం ఎద్దులపల్లి కి చెందిన శేఖర్ వేర్వేరుగా రెండు కార్లలో మద్యం తరలిస్తుండగా వాహనాల్లో తనిఖీలు భాగంగా పాలసముద్రం వద్ద పట్టుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. పామిడి మండలం ఎద్దులపల్లికి చెందిన శేఖర్ తప్పించుకున్నట్లు తెలిపారు తప్పించుకున్న శేఖర్ పట్టుకోవడానికి గాలిస్తున్నట్లు తెలిపారు. మద్యం విలువ రూ. 2.40 లక్షలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
బుధవారం 1
మే 2024



నిబంధనల అమలులో నిర్లక్ష్యం

రాష్ట్ర సరిహద్దులో నామమాత్రపు తనిఖీలు...

నెల రోజుల్లో పట్టుకుంది సున్నా..!

తనిఖీ లేకపోవటంతో చెక్‌పోస్టు వద్ద యథేచ్ఛగా వెలుతున్న వాహనాలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

కర్నాటక సరిహద్దు ప్రాంతం కొడికొండ చెక్‌పోస్ట్‌లో తనిఖీలు నామమాత్రంగానైనా జరగడం లేదు. కేవలం రోజులో గంట లేదా రెండు గంటలు తనిఖీలు చేస్తే ఎక్కువ అన్న చందంగా తయారైంది పరిస్థితి. ఫొటోలు కోసం కొన్ని వాహనాలను తనిఖీ చేస్తూ వాటిని వారి ఉన్నత స్థాయి అధికారులకు పంపి సరిపెట్టుకుంటున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. తనిఖీ కేంద్రం వద్ద తొలుత సిఆర్‌పిఎఫ్ బలగాలను అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి నిత్యం తనిఖీ చేసే అధికారులు ఇప్పుడు ఆ తరహా తనిఖీలు చేపట్టం లేదు. వయస్సు మళ్లిన అధికారులను తనిఖీలకు కేటాయించడంతో వారు టెంట్‌కు మాత్రమే పరిమితం అవుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నోటిఫికేషన్ వెలుబడిన తొలి రోజుల్లో ముమ్మరంగా తనిఖీలు చేసిన అధికారులు ఇప్పుడు ఆ తరహాలో తనిఖీలు చేపట్టడం లేదు. ఇక అప్పట్లో గోల్డ్ తరలిస్తున్న ఒక వాహనాన్ని స్టేషన్ తరలించారు. అ విషయంలో ప్రాసస్ తెలియక అధికారులు ఇబ్బందులు పడ్డారు. ఇక అప్పటి నుండి ఆ ప్రాసస్ ఎందుకు తలనొప్పి అన్న చందంగా దేనినీ పట్టుకున్న పాపానికి పోలేదని పోలీసు శాఖకు చెందిన అధికారులే వాఖ్యానించడం కొసమెరుపు. ఎన్నికలకు కేవలం 13 రోజుల సమయమే మాత్రమే ఉంది. కీలకమైన సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు తాయిళాలు పెద్ద ఎత్తున కర్నాటక నుండి ఆంధ్రాకు తరిళే ప్రధాన దారులలో 44 వ జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్ ప్రధానమైంది. అయితే అక్కడ ఆ స్థాయిలో తనిఖీలు నిర్వహించడంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యం చేస్తుంటే ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు, ఉపసంహారణ పనులలో బిజీగా ఉంటే పోలీసులు నామ మాత్రంగా తనిఖీలతో మమా అనిపిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఎస్పీ ఓ వైపు సీరియస్‌గా ఉన్నా ఇక్కడ వయస్సు పైబడిన వారిని నియమించడంతో తనిఖీలు కాస్త డొల్లగా తయారయ్యాయి. నిబంధన మేరకే తనిఖీలు కాని నిబద్దత మాత్రం కన్పించడం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. ఇక గడిచిన నెల రోజుల్లో తనిఖీలలో చెప్పుకోతగ్గ పట్టుబడింది ఏమి లేదంటే తనిఖీలు ఏ విధంగా చేస్తున్నారో అర్థం అవుతుంది. ఇక జిల్లా ఎస్పీ వచ్చిన సందర్భంగా చెక్‌పోస్టు తనిఖీ కేంద్రం వద్ద చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ తర్వాత షరా మామూలే.. మధ్యాహ్నం పూట ఎండ పేరిట తనిఖీలు పూర్తిగా వదిలేసే అధికారులు సాయంత్రం 7 వరకు కూడా టెంట్‌కే పరిమితం అవుతున్నారని ఆ తరువాత కూడా నామ మాత్రంగా తనిఖీ చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ చూపి తనిఖీలను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది.

వైసిపికి ఓటమి భయం : టిడిపి



మహిళా ఓటర్లతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు పల్లె సింధూర, సవితమ్మ

ప్రజాశక్తి -పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీలోని 10 వ వార్డులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పుట్టపర్తి యువ నాయకులు రామ్ లక్ష్మణ్‌లు హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పదో వార్డు కౌన్సిలర్ రమణమ్మ, ప్రభాకర్, రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, టిడిపి మైనార్టీ విభాగం నాయకుడు మహమ్మద్ రఫీ, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : పట్టణంలోని గోకులం 11 12 మున్సిపల్ వార్డులలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, పుట్టపర్తి యువ నాయకులు రామ్ లక్ష్మణ్ సోదరులు,మాజీ జడ్పిటిసి చెన్నకేశవులు మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, మాజీ హుడా చైర్మన్ సుధాకర్ నాయుడు, నాయకులు మహమ్మద్ రఫీ, ఓబులేసు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం :హిందూపురం పట్టణంతో పాటు నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే బాలయ్యను గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రొద్దం : మండల పరిధిలోని బూచర్ల, రాగిమేకలపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు పార్థసారధి, సవితమ్మలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశ పెట్టిబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్య సాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షులు చిన్నప్పయ్య, చంద్రమౌళి, జీవీపీ నాయుడు, మాజీ ఎంపీపీ నరసింహులు, మాధవ నాయుడు, టైలర్ ఆంజనేయులు, హరీష్, కంబాలపల్లి సర్పంచి మంజు, తురకలపట్నం నాగేంద్ర, శ్రీనివాసులు, షణ్ముఖ, హరికృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోనిటి సదుం పంచాయతీ ఎర్ర చెరువు పల్లి , సున్నం పల్లోలపల్లి అగ్రహారం బేరిపల్లి నందిగానిపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆపార్టీ మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజారెడ్డి, ఎన్ ఈశ్వర్ రెడ్డి కావడి ప్రవీణ్ కుమార్, సోంపాలెం నాగభూషణ బుగిడే చంద్ర, ఎస్.టి.డి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మహిళలకు జీవిత భద్రత భరోసా ఉండాలంటే టిడిపితోనే సాధ్యమవుతుందని పుట్టపర్తి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సిద్ధరామపురం గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సొంత మండలాన్ని కూడా అభివద్ధి చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ ఎఎన్ మూర్తి, మండల కన్వీనర్ మల్లీ రెడ్డి, నాయకులు అప్పస్వామి, బొట్టు కిష్టప్ప, గోపాలపురం గంగాధర్, రవి, మంజునాథ్, మీసాల మురళి తది తరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరకు మద్దతుగా టిడిపి స్థానిక నాయకులు మంగళవారం స్థానిక బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పిట్ట ఓబుల్ రెడ్డి, జయన్న, మండోజి ఆరిఫ్ ఖాన్, నిజాం, షాను, చాంద్‌బాషా, అఖిల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి :ఓటమి భయంతోనే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ తనపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. పరిగి మండలంలోని ఊటకూరు బసనపల్లి పరిగి చిన్న పల్లి బోరెడ్డిపల్లి గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుగొండలో తాను చేసిన సేవా కార్యక్రమాలే తనకు మంచి పేరు తీసుకువచ్చాయని అన్నారు. ఉషశ్రీ మాట్లాడే కుయుక్తి మాటలను ప్రజలు నమ్మరన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జనం మెచ్చని జగన్ మేనిఫెస్టో : కందికుంట

పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

వైసిపి ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో అట్టర్‌ఫ్లాప్ అని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ వర్గంలోని నల్లచెరువు మండలంలోని 50 వైసిపి కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. పూలకుంటలోని ఆ పార్టీకి చెందిన నాగభూషణం ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరాయి వారందరికీ కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా కులాలు, మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున టిడిపికి మద్దతు తెలుపుతున్నారన్నారు. జగన్ అరాచకాలపై విసిగిపోయిన సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వలస బాట పడుతున్నారని వారందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో సూపర్‌గా హిట్‌గా నిలిచాయన్నారు. కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుపై అన్ని రకాలైన ఆశలు వదులుకుని విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.

ఆదరించండి.. రుణపడి ఉంటా...

మైనార్టీలకు అండగా నిలబడేది టిడిపినే అని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలోని దరుస్సలం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కదిరి డివిజన్ భారత్ కార్పెంటర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కందికుంట మాట్లాడుతూ నియోజవర్గానికి ఏం చేయాలో స్వయంగా చంద్రబాబుతోనే చెప్పించానని అన్నారు. కార్మికులు, చేతివత్తులు ఎవరైతే ఉన్నారో వారికి వేదికను ఏర్పాటు చేసి పని కల్పిస్తామన్నారు. కులం ,మతం పేరు చెప్పి ఓట్లు అడిగితే గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి పవన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఆల్ఫా ముస్తఫా,మహబూబ్ బాషా,బహువుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పాలనలో సమన్యాయం : వైసిపి

రోడ్‌షోలో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి - బుక్కపట్నం

జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాముదుర్తి వెంకటాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే అభివద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీలతతో పాటు అధికసంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

రొద్దం : వైసిపి పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 19 పంచాయతీలలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోనిబూచర్ల, నారా నాగేపల్లి తదితర గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు బి.నారాయణరెడ్డి, తిమ్మయ్య, ఎన్ నారాయణరెడ్డి, సి నారాయణ రెడ్డి, అక్కులప్ప, మారుతి రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : వైసిపితోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని వైసిపి నియోజక వర్గ అభ్యర్థి దీపిక తెలిపారు. ఎన్నికల ప్రచారంలో మంగళవారం పట్టణంలోని మెయిన్ బజారు తదితర ప్రాంతాలలో దీపిక ఇంటింటికి, దుకాణాల వద్ద ప్రచారం చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : వైసిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా ఆపార్టీ మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, మండల పరిశీలకుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కొత్తచెరువులోని మసీదు వీధి, ఎస్సీ కాలనీ, దర్గా వీధి, ధర్మవరం రోడ్డులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వైసీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, సింగల్ విండో నాగభూషణ, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి రాధా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు అమలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల నిబంధనలను పగడ్బందీగా అమలు చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనూబ్ కుమార్, దీపక్ రామచంద్ర తివారి తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్‌ఒ కొండయ్య తో కలిసి జిల్లా ఎన్నికల నిర్వహణపై చేపట్టిన చర్యలు ఇతర ఏర్పాట్ల గురించి సమీక్షించారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల సజావుగా జరిగేందుకు అవసరమైన మేరకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పార్లమెంట్, ఆరు నియోజకవర్గాలలో ఉన్న ఓటర్ల వివరాలు తుది ఓటరు జాబితా, భద్రతా చర్యలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, వెబ్ కాస్టింగ్ ఎన్నికల విధుల్లో భాగంగా సిబ్బంది కేటాయింపు, శిక్షణ కార్యక్రమాలు పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాలలో వసతి సౌకర్యాలు, ఫ్లయింగ్ స్క్వాడ్, మైక్రో అబ్జర్వర్ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ల నోడల్ అధికారి వెంకటనారాయణ, అబ్జర్వర్ల లైజనింగ్ అధికారులు వైవి. సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

ఎన్నికల నిబంధనలకు నీళ్లొదిలిన అధికారులు

ప్రజాశక్తి - తనకల్లు

మండల స్థాయి అధికారులు ఎన్నికల నిబంధనలకు నీళ్లొదిలారని స్థానికులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రము లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జాతీయ రహదారిపై ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే సిద్దారెడ్డిలకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఎలాంటి పరదాలు కట్టకుండా అలాగే ఉంచారు. ఈవిషయంపై ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అభ్యంతరం తెలిపినా పట్టించు కోవటం లేదని ఆయా పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మేడే స్ఫూర్తితో వ్యవసాయ కూలీల ఐక్య పోరాటం
ద్వారా సాగు భూములు సాధిస్తాం..
జె.నారాయణ
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు,
సాగు భూముల సాధన కమిటీ కార్యదర్శి, కోగిర రెవెన్యూ గ్రామం. రొద్దం మం॥

"మేడే" శుభాకాంక్షలు
కార్మిక, సమస్యలకై కార్మిక లోకం ఏకమై కార్మికుల హక్కుల సాధనకై
పోరాడుతున్న కార్మిక లోకానికి కార్మిక విప్లవ దినోత్సవ శుభాకాంక్షలు.
అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్
చెన్నేకొత్తపల్లి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

"మేడే" శుభాకాంక్షలు
జ్యోతి లత
అంగన్‌వాడి యూనియన్
జిల్లా నాయకురాలు,
తాడిపత్రి
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్న కార్మిక,
కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, మేడే శుభాకాంక్షలు...
అంగన్‌వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్, తాడిపత్రి డివిజన్

"మేడే" శుభాకాంక్షలు
కార్మిక, సమస్యలకై కార్మిక లోకం ఏకమై కార్మికుల హక్కుల సాధనకై
పోరాడుతున్న కార్మిక లోకానికి కార్మిక విప్లవ దినోత్సవ శుభాకాంక్షలు.
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
చెన్నేకొత్తపల్లి మండలం శ్రీ సత్యసాయి జిల్లా

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు
నిరంతరం పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న
నాయకులకు, కార్యకర్తలకు, మేడే శుభాకాంక్షలు...
ఎస్.ఓ.నాగరత్నమ్మ కేజీబీవీ స్కూల్, రొద్దం

మేడే శుభాకాంక్షలు
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం
పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు,
కార్యకర్తలకు, "మేడే" శుభాకాంక్షలు...
వి.శ్రీదేవి సత్యసాయి జిల్లా అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి
బి.కె.ఉషారాణి జిల్లా ఉపాధ్యక్షులు
జి.పద్మావతి జిల్లా కమిటీ మెంబర్
హరిపా మడకశిర ప్రాజెక్టు కోశాధికారి
నాగమణి గుడిబండ ప్రాజెక్టు మండల అధ్యక్షురాలు
మహాదేవి గుడిబండ ప్రాజెక్టు కార్యదర్శి
లక్ష్మిదేవమ్మ గుడిబండ ప్రాజెక్టు మండల కార్యదర్శి

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - లేపాక్షి

మండలంలోని చోళసముద్ర సమీపంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబందించిన కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ అరుణ్‌బాబు మంగళవారం పరిశీలించారు. హిందూపురం పార్లమెంటుకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన గదులను పరిశీలించిన ఆయన అక్కడి ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం, లేపాక్షి మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ అరుణ్‌బాబు మంగళవారం పరిశీలించారు. హిందూపురం మండలంలోని గుడ్డంపల్లి సమీపంలో ఉన్న బిట్ కళాశాల, లేపాక్షి మండలంలోని చోళ సముద్ర సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ తదితరులు పాల్గొన్నారు.

'పురం' సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణం, నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ కేటాయించిన తన గుర్తును ప్రకటించి, తన మ్యానిఫెస్టోను ప్రకటించారు. హిందూపురం ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచానని తన గుర్తు అగ్గిపెట్టిగా ఎన్నికల సంఘం కేటాయించిందని చెప్పారు.. తాను గెలుపొందితే ఐదు సంవత్సరాలు స్థానికంగా నివాసం ఉంటూ విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. హిందూపురం అభివృద్ధికి సప్తపది కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. ఈ సమావేశంలో వాల్మీకి నాయకులు నరేష్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపికి రాబోయే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని దీంతోనే దాడులకు తెగబడుతోందని భారత చైతన్య యువజన పార్టీ జిల్లా నాయకులు ఆంజనేయులు విమర్శించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రయాదవ్ పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వర్గీయులు భౌతిక దాడులకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని అయితే రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా పుంగనూరులో వైసిపి నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామంలో ఇతర పార్టీల వారు ఎన్నికల ప్రచారం చెయ్యకూడదని చట్టంలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రచారం చేయకూడదని అడ్డుకోవడమే కాకుండా దాడులకు తెగబడ్డారనిమరోపక్క భారత చైతన్య యువజన పార్టీ మహిళ కార్యకర్తలను సైతం వైసిపి గుండాలు వెంటాడి దాడి చేశారని విమర్శించారు. భద్రత కల్పించవలసిన పోలీసులు ఇంత విధ్వంసం జరుగుతుంటే చోద్యం చూడటం అన్యాయమని ఆరోపించారు.

పుట్టపర్తి క్రైమ్ : పుంగనూరులో బిసివై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్‌పై వైసిపి మూకలు విచక్షణా రహితంగా దాడి చేయడం, ప్రచార వాహనాలను తగులబెట్టడాన్ని పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పుట్టపర్తి మున్సిపాలిటీ లోని గోకులంలో వారు మాట్లాడుతూ, పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జాగీరా అని ప్రశ్నించారు. కళ్లెదుటే దాడులు జరుగుతున్నా పోలీసులు ఏమీ చేయలేక చేతులెత్తేయడం విచారకరమన్నారు. ఎన్నికల కమీషన్ తక్షణమే జోక్యం చేసుకుని పుంగనూరులో జరిగిన ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాజశేఖర్ యాదవ్, కిరణ్ యాదవ్, ఓబులేష్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, గంగప్ప యాదవ్, రామకృష్ణ యాదవ్, అశ్వత్ యాదవ్, గోవింద్ యాదవ్, శేఖర్ యాదవ్, నారాయణప్ప యాదవ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలసలు

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

పుట్టపర్తి నియోజకవర్గంలో నిత్యం వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో కొత్త చెరువు మండలం పోతుల కుంట పంచాయతీలో 15 కుటుంబాలు, ఓడి చెరువు మండలం రామిరెడ్డి పల్లిలో 3 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

4 నుంచి బాస్కెట్‌బాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం

ధర్మవరం టౌన్ : ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ ట్రస్టు సౌజన్యంతో మే 4న స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఉచిత బాస్కెట్బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు అసోషియేషన్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడి, అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణ ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 4 : 30గంటల నుండి6:30గంటల వరకు ఉం టుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు 9030944717, 939170032 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

Format C-1

(For candidate to publish in News papers, TV)

Declaration about criminal cases

(As per judgment dated 25 th September,2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **YELLAREDDY GARI VISWESWARA REDDY** Son of **Late YELLAREDDY GARI NARAYANA REDDY AGE 64 YEARS, Door No. D.No.2-18, OC COLONY, RAKETLA VILLAGE, URAVAKONDA MANDAL-515822, ANANTHAPURAMU DIST, ANDHRA PRADESH.**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH.**

Name of constituency : **149- URAVAKONDA ASSEMBLY CONSTITUENCY.**

I, YELLAREDDY GARI VISWESWARA REDDY (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	(A)Pending criminal cases			
	Name of Court	Case No. and dated	Status of case	Section(s) of Acts concerned and brief description of offences(s)
1.	The Hon'ble Prl. Assistant Sessions Judge, Ananthapuramu	S.C.448 /2023 (Cr.No. 4/2010 of No.III Town Police Station Ananthapuramu)	For Consideration of charges	U/s 147, 148, 448, 109, 324, 307, 332, 380, 436, 452 r/w 149 IPC and Section 7(1) Criminal Amendment Act and on 07-01-2010 T.V-5 Channel Telecasted News that, the Ambani brothers of Reliance Industries conspired with pilots to kill former Chief Minister Dr.Y.S. Raja sekhar Reddy as a result at about 10.00 PM crowd of people enter into Reliance Mart, Anantha puramu and destroyed.

(B) Details about cases of conviction for criminal offences			
Sl. No.	Name of Court & date of order	description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	The Hon'ble Special Judicial Magistrate of First Class (Railways) Guntakal, In STC.579/2013 Dt:13-07-2016	Cr.No.720/2009 of RPF Ananthapuramu Police Station U/s 147 and 174-A of Railway Act. Trespassed in to railway premises at the time of Samaikhya Andhra movement and The Hon'ble Court imposed only fine of Rs.800/- & said fine amount paid on 13.07.2016.	The Hon'ble Court imposed only fine of Rs.800/-.
2.	The Hon'ble Special Judicial Magistrate of Second Class (Railways) Dharmavaram. STC.126/2019 Dated:15-02-2019	Cr.No.353/2018 of RPF Dharmavara Railway Police Station U/s 147 of Railway Act. Trespassed in to railway premises and The Hon'ble Court imposed only fine of Rs.150- & said fine amount paid on 15-02-2019.	The Hon'ble Court imposed only fine of Rs.150/-.

ఓటమి భయంతోనే మైనార్టీలను రెచ్చగొడుతున్నారు..

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దగ్గుపాటి, అంబికా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఓటమి భయంతో వైసిపి నాయకులు మైనారిటీలను రెచ్చగొడుతున్నారని అనంతపురం టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని 17, 18వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు జనంలో బాగా నాటుకుపోయాయన్నారు. వైసిపి మేనిఫెస్టో పూర్తిగా తేలిపోయిందన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపుతో వృద్ధులు టిడిపి వైపు ఉన్నారని తెలిపారు. రూ.4 వేల పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇకపోతే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. టిడిపి హయాంలో వచ్చిన టవర్ క్లాక్ బ్రిడ్జి పనులు

దగ్గుపాటి, అంబికాకు హారతి ఇస్తున్న మహిళ

చేశారని, అవి కూడా ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో మనకు కనిపిస్తోందన్నారు. కచ్చితంగా ప్రజాస్పందన చూస్తుంటే భారీ విజయం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు.

మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు

ఐదేళ్ల వైసీపీ పాలనలో దగాపడ్డ జనానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో స్వాంతన కల్గించేలా ఉందని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 49, 50వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందిరా నగర్, గంగానగర్, శ్రీశ్రీ నగర్, 50వ డివిజన్ అరుణోదయ కాలనీ, హెచ్చెల్సీ కాలనీ, హెచ్చెల్సీ ఎక్స్ టెన్షన్, పోస్టల్ కాలనీ, టెలికామ్ కాలనీ, రెండవ రోడ్డు ఎక్స్ టెన్షన్ ప్రాంతాల్లో రోడ్ షో, ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో విడుదల చేసిన రెండు గంటల్లోనే ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, తాజాగా కూటమి మ్యానిఫెస్టోతో ప్రజల్లో సంతోషం కనిపిస్తోందన్నారు.

కురుబలకు అధిక ప్రాధాన్యత : కాలవ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

టిడిపి కురుబలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని ఉద్దేహాల్‌లో కురుబ కులస్తుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ టిడిపి కురుబ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎంతోమందిని ఎంపీపీ, జడ్పిటిసి, ఎమ్మెల్యేలు, ఎంపీలను చేసిందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరామిరెడ్డి, కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

'కాలవ'కు అపూర్వ ఆదరణ

రాయదుర్గం : రాయదుర్గంలోని 29వ వార్డులో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా కాలవ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే రాయదుర్గంలో చేనేత, గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధి చెందిందన్నారు. ఇందుకు తనవంతు కృషి చేశానన్నారు. తిరిగి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయా పరిశ్రమల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యురాలు జ్యోతి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు టంకసాల హనుమంతు, బళ్లారి చెన్నవీర, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పల నాగభూషణ

అనంతపురం కార్పొరేషన్ : గత మేడే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఉద్యమిద్దామని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పల నాగభూషణ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇది వరకే ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేయడం ద్వారా రూ.21 వేల పే వేతనం, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతన, కార్మికులు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.75వేలు వంటి సమస్యలను సాధించుకున్నామన్నారు. వీటితోపాటు కార్మికులు సాధారణ, ప్రమాద వసాత్తు మరణించిన కార్మికులకు రూ.2 నుంచి రూ.5 లక్షల వరకూ ఎక్స్‌గ్రేషియా సాధించామన్నారు. ఈ మేడే స్ఫూర్తితో కార్మికులందరినీ ఐక్యం చేసి 12వ పి.ఆర్.సి సాధన, రూ.25 వేల వేతనం, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా పోరాడుదామన్నారు.

జగన్ చెబితే..చేస్తాడంతే.. : ఎం.వీరాంజనేయులు

శింగనమల : చంద్రబాబు మాదిరి హామీలు ఇచ్చి మోసం చేయడం కాదని, సిఎం జగన్ చెప్పాడంటే చేస్తాడు అంతే అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. మంగళవారం గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో ఎంపీ అభ్యర్థి ఎం.శంకరనారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధ్యక్షులు పైలా నరసింహయ్య, నాయకులు పామిడి వీరాంజనేయులు పాల్గొన్నారు.

<u>Format C-1</u>

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate :**N.Nagaraju,** D/No.3-93, Utukuru Village and post, Parigi Mandal, Sri Sathyasai District, Andhra Pradesh.

Name of Political Party : **Jaibhim Rao Bharat Party** (Independent Candidates should write "Independent " here) *Name of Election: General Elections to Assembly 2024

Name of Constituency: Penugonda Assembly Constituency

I N. Nagaraju (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI. No	Name of Court	Case No & Dated	Status of Case's	Section(s) of Acts concerned brief description of offence(s)
1	Judicial First Class Magistrate, Hindupur	168/2019 24.02.2024	Pending	U/s 355, 354, 323, 447, 427 r/w 34 IPC, assaults or uses criminal force to any person
2	Judicial First Class Magistrate, Hindupur	Cr.No.289/2020 07.02.2024	Pending	U/S 447, 341 r/w 34 IPC, commits criminal trespass
3	Judicial First Class Magistrate, Hindupur	Cr.No.308/2020 14/02/2024	Pending	U/s 447, 506 r/w 34 IPC, commits criminal trespass
4	Judicial First Class Magistrate, Hindupur	Cr.No 361/2020 28//03/2024	Pending	U/s 353 IPC, Assault or criminal force to deter public servant from discharge of his duty
5	Judicial First Class Magistrate, Hindupur	Cr.No.23/2022 14/02/2024	Pending	U/s 143, 447, 506 r/w 149 IPC, unlawful assembly.

(B) Details about cases of convention for criminal offences

SI. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punished imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

వెన్నుపోటుదారుడిని ఓడిద్దాం..

కాపు సంఘం రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలోని కాపు, బలిజ, ఒంటరి వర్గాల వారికి 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా, ఆర్థికంగా, సామాజికంగా, ఉద్యోగ, ఉపాధి పరంగా వెన్నుపోటు పొడిచిన సిఎం జగన్‌రెడ్డిని మరవకూడదని కాపు జెఎసి రాష్ట్ర నాయకులు అన్నారు. మంగళవారం అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు సంఘం జెఎసి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కాపు జెఎసి రాష్ట్ర నాయకులు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ వైసిపి కాపు జాతిని మోసం చేసిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కింద 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం కాపు విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. ఎన్నికల ముందు కాపులకు ప్రత్యేకంగా సంవత్సరానికి రూ.2 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.10 కోట్లు ఖర్చు పెడతానని చెప్పి కేవలం రూ.1490 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన ఒక్కరికీ

విలేకరులతో మాట్లాడుతున్న కాపు నాయకులు

సబ్సిడీపై రుణాలు ఇవ్వలేదన్నారు. అదే టీడీపీ ప్రభుత్వంలో కాపు నేస్తం ద్వారా విదేశీ విద్యకు అర్హులైన పిల్లలకు రూ.15 లక్షల వరకూ చెల్లించేవారన్నారు. అంతేగాకుండా కాపులకు వ్యాపారు అభివృద్ధి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష సబ్సిడీతో రూ.2 లక్షల వరకూ రుణాలు అందించారన్నారు. వైసిపి వచ్చా ఆ ఊసే లేకుండా పోయిందన్నారు. కావున ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్, బీజేపీ కౌన్సిల్ మెంబర్ రామ్మూర్తి, నాయకులు గాజుల ఆదెన్న, రాయల్ మురళి, పాములరాయి వెంకటేష్, గల్లా హర్ష, బొప్పా రామకృష్ణ, పావురాల శేఖర్, పూలపాండు, గుర్రం నాగభూషణ, ధనుంజయ్, రవి, ప్రమీల, శకుంతల, గంగాదేవి, రాణి పాల్గొన్నారు.

ప్రజల జోలికొస్తే సహించం : గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-పామిడి

'వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి చెబుతున్నా.. రాజకీయంగా నువ్వు, నేను శత్రువులం.. ఏదైనా సమస్య ఉంటే మనమిద్దరమే తేల్చుకుందాం.. అంతేగానీ ప్రజల జోలికి వస్తే సహించేది లేదు..' అంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని రహమత్ ఫంక్షన్ హాల్‌లో భగీరథ ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పర సగర సోదరులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా పెద్దఎత్తునా సమ్మేళనానికి వచ్చి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. 'ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. అందరికీ అందుబాటులో ఉంటా.. ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తా..' అంటూ హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో టిడిపి కుటుంబ సభ్యులను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు.. ఇక వారి దాదాగిరి చెల్లనీయనన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, మీ కుటుంబ సభ్యుడు గుమ్మనూరు జయరామ్ మీకు అండగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి సగర సంఘం నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

MAY day
మేడే శుభాకాంక్షలు
CITU
కార్మికులు తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్న కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, "మేడే" శుభాకాంక్షలు...
తిరుపాల్
సిఐటియు అనుబంధం
మున్సిపాల్ యూనియన్ నాయకుడు,

మేడే శుభాకాంక్షలు
May Day
కార్మిక, కర్షకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలతో మీ..
కె. నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్
ఏటీఎం నాగరాజు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్
బండారి ఎర్రిస్వామి, నగర అధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్‌యూనియన్
సాకే తిరుమలేష్, నగర కార్యదర్శి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్
ఏ.పీ.మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులు
(సీఐటీయూ అనుబంధం) అనంతపురం

కార్మికులందరికీ
మేడే శుభాకాంక్షలు
తమ హక్కుల కోసం పని గంటల అమలు కోసం పోరాడి సాధించుకొన్న సందర్భంలో ఎందరో కార్మికులు అమరవీరులైయ్యారు. వారికి జోహార్లు అర్పిస్తూ..కార్మికులు జరుపుకొంటున్న " మేడే " శుభాకాంక్షలు తెలుపుతూ.. మీ..
డి.రాము హమాలి లీడర్,చెన్నేకొత్తపల్లి.

"మేడే" శుభాకాంక్షలు
S.R. బ్రదర్స్
ఫ్రూట్స్ మర్చంట్ & కమీషన్ ఏజెంట్, షాప్ నెం.43, మార్కెట్‌యార్డ్
గుత్తిరోడ్, అనంతపురం-515001
జిల్లాలోని చీనీ రైతులకు, వ్యాపారులకు, హమాలీలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు "మేడే" శుభాకాంక్షలు.
May Day
సి.సత్యమయ్య సి.కమల్ సి.రాజశేఖర్
Copyright: JS FRUITS PVT LTD

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, కార్మికులకు, ఆశా వర్కర్లకు, "మేడే" శుభాకాంక్షలు.
MAY day
ఆశా వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్
రొద్దం మండలం శ్రీ సత్యసాయి జిల్లా

మేడే శుభాకాంక్షలు
కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కోరుకొంటూ... కార్మికులకు విప్ల వందనాలు.
కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి !
మేనేజర్: అరవింద్ రెడ్డి
ఏటిడీ కంపెనీ డైరెక్టర్లు:
అమర్‌నాథ్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి
సంగీత

కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
◆ మండల ప్రజలకు, కార్మికులకు, "మేడే" శుభాకాంక్షలు.
◆ గాండ్లపెంట మండలంలోని పంచాయితీ పారిశుద్ధి కార్మికులకు, "మేడే" శుభాకాంక్షలు.
MAY day
ఎమ్.అక్కలప్ప, పారిశుద్ధ్య కార్మికుల మండల అధ్యక్షులు
కె.నరసింహులు, పారిశుద్ధ్య కార్మికుడు గాండ్లపెంట
ఎమ్.ఆంజినేయులు, పారిశుద్ధ్య కార్మికుడు గాండ్లపెంట
ఎమ్.కదిరప్ప, పారిశుద్ధ్య కార్మికుడు గాండ్లపెంట
ఎన్.గంగులప్ప, పారిశుద్ధ్య కార్మికుడు తూపల్లి
పారిశుద్ధ్య కార్మికుల యూనియన్, గాండ్లపెంట మం॥

"మేడే " శుభాకాంక్షలు
కళ్యాణదుర్గం డివిజన్ కార్మికులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు "మేడే " శుభాకాంక్షలు
MAY day
టి.అయూబ్ ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి, కళ్యాణదుర్గం

CITU
మేడే శుభాకాంక్షలు
May Day
మండలంలోని ప్రజలకు, అంగన్వాడి కార్మికులకు, ఆశా వర్కర్లకు పంచాయితీ కార్మికులకు "మేడే" శుభాకాంక్షలు.
అంగన్వాడి సిబ్బంది
లేపాక్షి మండలం

మేడే శుభాకాంక్షలు
MAY day
అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు, "మేడే" శుభాకాంక్షలు.
కె.నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు
ఎ.టి.ఎమ్.నాగరాజు, అనంతపురం జిల్లా అధ్యక్షులు
కె.సూర్యనారాయణ, గుత్తి మున్సిపాలిటీ అధ్యక్షుడు
ఎమ్.రామాంజినేయులు, గుత్తి మున్సిపాలిటీ కార్యదర్శి
కె.మహేష్, ఉపాధ్యాక్షుడు
May Day
టి.సుంకన్న, సహాయక కార్యాదర్శి
కె.బాలరంగన్న, కోశాధికారి, గుత్తి
టి.హరి, గుత్తి ఆర్.ఎస్.ఉపాధ్యాక్షుడు
ఎన్.రత్నాలు, కోశాధికారి
మున్సిపాలిటీ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, సి.ఐ.టి.యు అనుబంధం, గుత్తి

రామచంద్రయాదవ్‌పై దాడి అమానుషం

రాయదుర్గం : భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్‌పై చిత్తూరు జిల్లా సదుం మండలంలో దాడి చేయడం అమానుషమని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గౌని ప్రతాపరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రామచంద్రయాదవ్‌పై పెద్దిరెడ్డి అనుచరులు దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించడం పిరికిపంద చర్య అన్నారు. ఎన్నికల అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటుహక్కు వజ్రాయుధం : ఆర్‌డిఒ

కళ్యాణదుర్గం : ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని ఆర్‌డిఒ రాణీసుస్మిత అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటుహక్కుపై అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకుని బలమైన సమాజానికి దోహదపడాలని కోరారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

పామిడి : పట్టణ పరిధిలోని దేవరపల్లి గ్రామంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపు

పుట్లూరు : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించినట్లు ఎంపిడిఒ దస్తగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కుమ్మనమల, మడ్డిపల్లిలో పని చేస్తున్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు రుజువు కావడంతో తొలగిస్తూ డ్వామా పీడీ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

గేట్స్ హానర్ అవార్డుల ప్రదానం

గుత్తి : గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు గేట్స్ హానర్ అవార్డులను ప్రదానం చేశారు. ప్రతిభా అకాడమిక్ పరీక్షల్లో 70 నుంచి 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈసారి 285 మంది విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ సురయ, ఎఒ ఇంతియాజ్ బాషా, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రేష్మా, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

పెద్దవడుగూరు : ప్రశాంత ఎన్నికలకు మండలంలోని రౌడీషీటర్లు అందరూ సహకరించాలని తాడిపత్రి డీఎస్పీ గంగయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ సమయంలో ఎలాంటి గొడవలు, ఇతరులపై ప్రభావం చూపకుండా ప్రశాంతంగా జరిగేందుకు దోహదపడాలన్నారు. అలాకాకుండా ఎవరిపైన మీరు ప్రభావం చూపినట్లు సమాచారం తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రోషన్, ఎస్‌ఐ ముత్యాలశ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'మెట్టు' సుడిగాలి ప్రచారం

రాయదుర్గం : రాయదుర్గం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సోమవారం గుమ్మగట్ట మండలం కలుగోడు, జె.వెంకటంపల్లి, గోనబావి, రంగసముద్రం గ్రామాల్లో సుడిగాలి ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌని లక్ష్మీకాంతరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ పరిశీలకులు ఎంఆర్‌సి.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

ముస్లిములకు అండగా 'అనంత' కుటుంబం

ప్రజాశక్తి-అనంతపురం

దశాబ్దాలుగా నగరంలోని ముస్లిములకు తమ కుటుంబం అండగా ఉంటూనే ఉందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. టిడిపి మైనార్టీ విభాగం జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషాతోపాటు హాజీ జాఫర్ మొహియుద్దీన్, టీఎన్‌టీయూసీ కార్పెంటెర్స్ అసోసియేషన్ షఫీ, నగర కార్యదర్శి సాదిక్, హాజీ మహమ్మద్ రహంతుల్లా, నౌషాద్, షాకీర్, ఖలీద్, సుబహాన్, ఆజం, సాదిక్, ఫైజాన్, మొహిద్, తౌసిఫ్, షాహిద్, తదితరులు మంగళవారం వైసిపిలో చేరారు. ఈమేరకు స్వగృహంలో అనంత వెంకటరామిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి బీజేపీతో పొత్తు పెట్టుకుని ముస్లిములకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. దీంతో తాము వైసిపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు జిలాన్, అంజాద్, మారుతీనాయుడు, విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలోకి చేరిన ముస్లిములతో అనంత వెంకటరామిరెడ్డి

జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు డీఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలు, కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు జిల్లావ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. అక్రమాలకు తావులేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహించాలని జిల్లా పోలీసులు సంకల్పించారు. ఇందులో భాగంగా ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలలో చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని సూచిస్తున్నారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు తీసుకెళ్తుంటే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని కోరారు.

ఖాతాల్లోకి పింఛను నగదు : ఎంపిడిఒ

నార్పల : మండలంలో ఆధార్ లింక్ అయిన పింఛన్‌దారులకు నేరుగా బ్యాంకు ఖాతాలకు నగదు జమచేయనున్నట్లు ఎంపిడిఒ రాముడు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయి.. ఎవరికి ఇంటి దగ్గరికి వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తారో ఆయా సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అకౌంటులో డబ్బు పడని లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు.

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

ఆత్మకూరు : సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఇటుకలపల్లి సిఐ నరేంద్రరెడ్డి, ఆత్మకూరు తహశీల్దార్ పరమేశ్వరస్వామి సూచించారు. ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని తోపుదుర్తి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అలాకాకుండా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మునీర్‌అహ్మద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

పామిడి : పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామానికి చెందిన టిడిపి ఎంపిటిసి దివాకర్, రమణారెడ్డి వైసిపిలో చేరారు. ఈమేరకు మంగళవారం గుంతకల్లులోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పెద్దపుల్లారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రంగనాయకులు, చంద్ర, అమర్నాథ్, అశోక్, సుంకన్న, సుదర్శన్‌రెడ్డి, నాగరాజు, గణేష్, లక్ష్మన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే పట్టణ పరిధిలో కొండాపురం గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు ఎం.సునీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి 20 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వీరికి సీనియర్ నాయకులు జానకిరామిరెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో పి.ఆంజనేయులు, సిద్దయ్య, నాగయ్య, ఆదినారాయణ, పి.రమేష్, వెంకటరాముడు, నరసింహ, రామాంజనేయులు, ఎర్రిస్వామి, రమేష్, పి.సుధాకర్, అనిల్, రాజశేఖర్, విజయ్, నాగరాజు, దాదావలి, కె.రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

'బాబు'తోనే నాయీబ్రాహ్మణుల అభివృద్ధి

శింగనమల : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో ఆలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేలు గౌరవ వేతనం, సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.5వేల కోట్లతో ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలకు ఆర్థికసాయం, బీసీలకు 50 సంవత్సరాలకే రూ.4000 పింఛన్ ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే బీసీ కులాల్లో రాజకీయంగా పోటీ చేయలేని కులాలకు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా రూపుదిద్దిన మేనిఫెస్టోను విడుదల చేయడం హర్షణీయమన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి దౌల్తాపురం ప్రభాకర్ ప్రచారం

పామిడి : గుంతకల్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దౌల్తాపురం ప్రభాకర్ మంగళవారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, వికలాంగులకు రూ.6000, వృద్ధులు, వితంతువులకు రూ.4000 పింఛన్‌తోపాటు పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

2న విద్యార్థుల అభినందన సభ

రాయదుర్గం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 2న రాయదుర్గంలోని సమైక్యాంధ్ర భవన్‌లో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో స్థాయిలో మొదటి, ద్వితీయ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్, ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

ముస్లిముల రిజర్వేషన్లపై 'బాబు' స్పందించాలి

వజ్రకరూరు: ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ముస్లిములకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లపై టిడిపి స్పందించాలని వైసిపి ఉరవకొండ ఎన్నికల పరిశీలకులు కెవి.రమణ, మైనార్టీ నాయకులు ఎంఎ జిలాన్, ఆసీఫ్, పామిడి సలీం, మీరంబాషా, వడ్డ శేక్షావలి డిమాండ్ చేశారు. మంగళవారం ఉరవకొండలోని వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముస్లిములను మోసం చేయాలని ప్రయత్నిస్తే చంద్రబాబుకు పుట్టగతులు ఉండవన్నారు. బిజెపి నేతలంతా తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాం చెబుతున్నారన్నారు. అదే కూటమిలో ఉన్న చంద్రబాబు మాత్రం రిజర్వేషన్లపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. అంతేగాకుండా రిజర్వేషన్ల అంశం సుప్రీం కోర్టులో ఉంది ఉండంటూ తప్పుకోవడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి ముస్లిముల రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామిడి జాకీర్, అన్వర్, కె.బషీర్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న ముస్లిం నాయకులు

వైసిపి కార్యాలయం ప్రారంభం

వజ్రకరూరు : విడపనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైసిపి కార్యాలయాన్ని ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమిరెడ్డి, హనుమంతు, భరత్‌రెడ్డి, బసన్న, పుష్పావతి భీమ్‌రావు, దేశాయి సిద్ధార్థ, దేశాయి చంద్రనాథ్, రఘురాం, రామాంజనేయరెడ్డి, తిమ్మరాజు, రాజశేఖర్, గాజుల చిన్న వెంకటేష్, శ్రీరాములు, గిరిబాబు, జనార్దన్‌రెడ్డి, రామాంజనేయులు, ప్రకాష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు తలనీలాల వేలంపాట

నార్పల : మండల పరిధిలోని గూగూడు దేవస్థానంలో భక్తులు సమర్పించే తలనీలాల పోగుకు గురువారం వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శోభ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాలతోపాటు భక్తులు సమర్పించిన 5వేల కిలోల చక్కెరను వేలం వేయనున్నట్లు తెలిపారు. కావున వేలంలో పాల్గొనాలనుకునే వారు తలనీలాలకు రూ.లక్ష, చక్కెరకు రూ.20వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

జగనన్న కాలనీలో చోరీ

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని నెమితాబాదు జగనన్న కాలనీలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. కాలనీలో ఉండే వెంకటలక్ష్మి కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం కొనసాగించేది. ఈక్రమంలో సోమవారం రాత్రి కిరాణా దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లింది. గమనించిన గుర్తుతెలియని దుండగులు దుకాణంలోకి చొరబడి రూ.20వేలు నగదు, రూ. 9వేలు విలువ చేసే సిగరెట్ ప్యాకెట్లు, బీడీల కట్టలు, రూ.7వేలు విలువజేసే కూల్ డ్రింక్స్ బాటిళ్లు ఎత్తుకెళ్లారు. ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అసౌకర్యం కలిగించకుండా పింఛన్ల పంపిణీ

రాయదుర్గం రూరల్ : ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సామాజిక పింఛన్లను పంపిణీ చేయాలని ఎంపిడిఒ అల్లాబకాష్ సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1న మే డే సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉండడంతో 2వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు. పింఛన్ల కోసం లబ్దిదారులు సచివాలయాల దగ్గరకు రానవసరం లేదన్నారు. పింఛన్‌దారులకు అసౌకర్యం కలిగించకుండా పంపిణీ చేసేలా చూస్తామన్నారు. నడవలేని నిస్సహాయ స్థితిలో 1295 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాంటి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేస్తామన్నారు. నేరుగా పంపిణీ చేసే పింఛన్లు, ఖాతాలకు వేసేవారి వివరాలను ఆయా సచివాలయాల వద్ద నోటీసు బోర్డులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, కార్యదర్శులు వేణు, కొల్లప్ప, అశోక్, హేమంత్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు తనిఖీ

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలం ఓబుళాపురం వద్ద ఉన్న చెక్‌పోస్టును అదనపు ఎస్పీ రామకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం, నగదు, ఇతర ఎన్నికల తాయిలాలు రాష్ట్రంలోకి ప్రవేశించకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.